



రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు




F

# తెలుగు సుధ - 1

## తెలుగు వాచకం

### తొమ్మిదో తరగతి

(ద్వితీయ భాష)


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ
హైదరాబాదు



ఆంధ్రప్రదేశ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

# తెలుగుతోట

– *కందుకూరి వీరభద్రరావు*

ఎంత చక్కనిదోయి ! ఈ తెలుగు తోట
ఎంత పరిమళమోయి ! ఈ తోట పూలు
ఏ నందనము నుండి
యీ నారు తెచ్చిరో!
ఏ స్వర్ణదీ జలము
లీ మడుల కెత్తిరో!
ఇంత వింతల జాతు లీ తోటలో పెరుగు
ఈ తోట యేపులో నింత నవకము విరియు!
ఏ యమృత హస్తాల
ఏ సురలు సాకిరో
ఏ యచ్చరలమురువు
లీ తీరు దిద్దెనో!
ఈ పూల పాలలో నింత తీయందనము!
ఈ లతల పోకిళ్ళ కింత ఒయ్యారమ్ము!
ఏ మహత్తర శక్తు
లీ తోటలో గలవొ!
ఏ దివ్య తేజమున
కీ పూలలో నెలవొ
ఈ తోటపై గాలి యింతమెయి సోకెరా!
ఈ నీరసిలు బ్రదుకె యింత చివురింపనా!
మాయమ్మ వలపు వలె
రవి బింబ దీప్తివలె
హిమనగోన్నతి వోలె
ఋషివాక్కు మహిమవలె
నా యెడందను రేపు నా తెలుగు తోటలో
పాడుకొన నిండోయి ! పలవింపనిండోయి!

# జాతీయ జండా

– *గురుజాడ రాఘవశర్మ*

ఆడనీరా! యెగిరి – ఆడనీరా! విప్పి
హాయిగా, భారత జాతీయ జండా! ఆడనీరా!

మబ్బు మసకలేని – మంచి మార్గాన
తబ్బిబ్బులేని, స్వాతంత్ర్య పీఠాన ఆడనీరా!

పరజాతి చేత, లో – పల జిక్కి నలిగె
మరల విచ్చలవిడి – మసలగా, గలిగె ఆడనీరా!

వీరాధి వీరుల – వేడి నెత్తురులపై
విజయ స్తంభాలపై – వెలసిన జండా ఆడనీరా!

ధర్మ చక్రముతోడ – ధైర్యంపు నీడ
తా త్రివర్ణం బయి – తాండవించే జండా ఆడనీరా!

సాహస త్యాగాలు – శాంతి సత్యాలు
ఆత్మ విశ్వాసాలు ఔదార్య భావాలు ఆడనీరా!

ఈడుగా, జోడుగా – తోడి దేశాలలో
కూడి ముచ్చటలతో – క్రీడించు జండా ఆడనీరా!

సేతు సీతాచల – స్థిర భరత జాతి
ఖ్యాతి నిల్పిన మన – జాతీయ జండా ఆడనీరా!

© SCERT not to be republished